## పాలనా సౌలభ్యం కోసమే కొత్త మండలాలు

- ఎర్రవల్లిలో తాసీల్దార్ భవనాన్ని ప్రారంభించిన మంత్రి నిరంజన్‌రెడ్డి

ఇటిక్యాల, అక్టోబర్ 5: ప్రజలకు పాలనా సౌలభ్యం కొరకు నూతన మండలాలను ఏర్పాటు చేశామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. ఎర్రవల్లి (చౌరస్తా)లోని తాసీల్దార్ భవనాన్ని గురువారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. మండలం ఏర్పాటులో ఎమ్మెల్యే అబ్రహం కృషి ఎంతగానో ఉందన్నారు. ఎంపీటీసీలు, సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి మందా జగన్నాథం, ఎమ్మెల్యే అబ్రహం తాసీల్దార్ వెంకటేశ్వర్లు, స్థానిక సర్పంచ్ రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీపీగా బాధ్యతలు స్వీకరించిన త్రిపాఠి

గద్వాల అర్బన్ అక్టోబర్ 5: జిల్లా కేంద్రంలోని మొదటి అదనపు జిల్లా సెషన్స్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా గద్వాలకు చెందిన ఎంపీ త్రిపాఠిని నియమిస్తూ తెలంగాణ డైరెక్టరేట్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ డైరెక్టర్ వైజయంతి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో మొదటి అదనపు సెషన్స్ కోర్టు అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న జిల్లా పోక్సో కోర్టు ప్రత్యేక పీపీ ఆనంద్ నుంచి ఎంపీ త్రిపాఠి గురువారం బాధ్యతలు స్వీకరించారు.

## మహాపాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

ధరూరు, అక్టోబర్ 5: ఈనెల 7న మందకృష్ణ మాదిగ అలంపూర్ నుంచి చేపడుతున్న మహా పాదయాత్ర ప్రారంభోత్సవానికి మాదిగలు పెద్దఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పాదయాత్ర వాల్‌పోస్టర్లను సమితి నాయకులు గురువారం మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. కార్యక్రమంలో చిన్నపాడు ఆంజనేయులు, మన్యం, అబ్రహం, సంజీవులు, డీవై సత్యన్న, ఇమానియేలు, గోవిందు పాల్గొన్నారు.

## మహిళ లకు పెద్దన్న సీఎం కేసీఆర్

కేటీదొడ్డి, అక్టోబర్ 5: తెలంగాణ ఆడపడుచులకు పెద్దన్న మన ముఖ్యమంత్రి కేసీఆర్ అని వెంకటాపురం సర్పంచ్ ఆంజనేయులు అన్నారు. మండలంలోని వెంకటాపురంలో ఆయన బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

## అత్తింటి వేధింపులపై కేసు నమోదు

ఉండవెల్లి అక్టోబర్ 5: అత్తింటి వేధింపులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బాలరాజు పేర్కొన్నారు. ఆ వివరాలు.. కర్నూలు జిల్లా బళ్లారి చౌరస్తాకు చెందిన రేణుక ఉండవెల్లి గ్రామానికి చెందిన గొల్ల సురేశ్‌ను సంవత్సరం క్రితం ప్రేమించి పెళ్లి చేసుకుంది. కొద్ది రోజుల నుంచి భార్యాభర్తలకు మనస్పర్థలు వచ్చాయని, భర్త, ఆడపడుచు రాధమ్మ, వెంకటస్వామి టార్చర్ చేశారని పోలీసులను ఆశ్రయించింది. రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

## ఉద్యోగాలు సాధించిన వారికి సన్మానం

ఉండవెల్లి అక్టోబర్ 5: మండలంలోని మారమునగాల, ఉండవెల్లి, పుల్లూరు, చిన్న ఆముదాలపాడు యువతీ, యువకులు పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో 9మంది విజయం సాధించారు. మారమునగాల గ్రామానికి చెందిన మౌనిక ఎక్సైజ్, చంద్రశేఖర్ ఫైర్, మోహన్‌బాబు ఏఆర్, నాగరాజు బెటాలియన్, ఉండవెల్లి గ్రామానికి చెందిన యోగేశ్వర్, లక్ష్మణుడు, మినాక్షి, చిన్న ఆముదాలపాడు అజయ్, పుల్లూరు హైమవతి పోలీస్ శాఖలో కొలువులు సాధించారు. వీరిని ఆయా గ్రామసర్పంచ్‌లు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## రాజోళిలో బతుకమ్మ చీరలు పంపిణీ

రాజోళి, అక్టోబర్ 5: రాజోళి గ్రామ పంచాయతీ ఆవరణలో బతుకమ్మ కానుక చీరలను ప్రజాప్రతినిధులు, అధికారులు మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వమ్మ, ఎంపీడీవో గోవిందురావు, తాసీల్దార్ శ్రీనివాస్‌శర్మజోషి, ఉప సర్పంచ్ గోపాల్, జెడ్పీకోఆప్షన్ మెంబర్ నిషాక్, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల అర్బన్ అక్టోబర్ 5: రాష్ట్రంలో పార్టీలకతీతంగా అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని 32వ వార్డు చింతలపేటలో వడ్డెర సంఘం కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రూ.18లక్షల వ్యయంతో నిర్మించిన భవనాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతు పేదలు వివాహ శుభకార్యాలు జరుపుకొవాలని, అన్ని మౌలిక వసతులలో కమ్యూనిటీహాల్ ఏర్పాటు చేశామని అన్నారు. అలాగే గత పది సంవత్సరాలు గద్వాల ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధిని చూడాలని, అభివృద్ధి వైపు మొగ్గు చూపి మరోసారి అశీర్వదించాలని ప్రజల ఎమ్మెల్యే కోరారు. అనంతరం ఎమ్మెల్యేని వార్డు కౌన్సిలర్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామన్ గౌడ్, నాయకులు వెంకట్రాములు, కృష్ణ, మహేశ్, కుర్మన్న తదితరులు ఉన్నారు.



గద్వాల మండలం కొత్తపల్లిలో అదనపు తరగతి గదులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

## అదనపు తరగతి గదులు ప్రారంభం

గద్వాల రూరల్, అక్టోబర్ 5: స్వరాష్ట్రంలో విద్యారంగానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మన ఊరు– మనబడి కార్యక్రమంలో భాగంగా రెండు అదనపు తరగతి గదులను, అదేవిధంగా భోజనశాలను ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ముందుగా సరస్వతీ దేవి విగ్రహానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో, రాష్ట్ర వ్యాప్తంగా మన ఊరు–మనబడి కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. అదేవిధంగా మన నియోజకవర్గంలోనూ కొన్ని పాఠశాలలను ఎంపిక చేశామని, ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించడం జరిగిందని అన్నారు. వసతులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జంబు రామన్‌గౌడ్, ఎంపీపీ ప్రతాప్‌గౌడ్, సర్పంచ్ అశోక్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాముడు, రమేశ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేశాం.. బాజాప్తా ఓట్లడుగుతాం

గట్టు, అక్టోబర్ 5: ఐదేళ్లలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాను. కాబట్టి ప్రజల వద్దకు వెళ్లి బాజాప్తా ఓట్లు అడుగుతాను. నా వ్యక్తిత్వం, అభివృద్ధిని చూసే ఓటర్లు నాకు ఓటు వేస్తారు అని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన స్థానిక రైతువేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్‌లు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రోజులో 18 గంటలు ప్రజల కోసమే పనిచేస్తున్నానని అన్నారు. గతంలో నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి జరిగిందన్నారు. మహిళలు గుక్కెడు తాగునీటి నీటి కోసం అవస్థలు పడేవారని, మిషన్ భగీరథతో గడపగడపకూ కృష్ణమ్మ నీరు చేరుతుందన్నారు. సాగునీటి వనరుల కల్పనతో బీడు భూములన్నీ సస్యశ్యామలం అయ్యాయన్నారు. రైతుబంధు, రైతుబీమాతో రైతు కుటుంబాలకు ధీమా ఏర్పడిందన్నారు. భూముల విలువ కూడా పెరిగిందని, రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగైందని అన్నారు. గట్టు ఎత్తిపోతల పనులు జోరుగా కొనసాగుతున్నాయని, ఇది పూర్తయితే గట్టు, కేటీదొడ్డి మండలాల రైతుల కష్టాలు త్వరలో తీరనున్నాయన్నారు. గట్టు రైతుబంధు కింద రూ.165కోట్లు, రైతుబీమా కింద రూ.10కోట్లు గట్టు మండలంలోని రైతులకు అందాయన్నారు. కల్యాణ లక్ష్మి పథకం కింద 1,426మంది లబ్ధిదారులకు రూ.14కోట్లు పంపిణీ చేశామన్నారు. ఎన్నికల ముందున్న నేపథ్యంలో కొత్తబిచ్చగాళ్లు ఓట్ల కోసం వస్తుంటారని, పొరపాటున కూడా వారి భ్రమలో పడవద్దని ఎమ్మెల్యే ప్రజలకు సూచించారు. లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం మంజూరు పత్రాలు, సర్పంచ్‌లు, పీఎస్‌లు, క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్స్‌ను అందచేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ ధనుంజయ, ఎంపీవో మహేశ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామన్‌గౌడ్, ఎంపీపీ విజయ్‌కుమార్, వైస్ ఎంపీపీ సుమతి, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్, గట్టు ఎంపీటీసీ కృష్ణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు వాహబ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సింగిల్ విండో డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



కళాశాల విద్యార్థినులకు స్పోర్ట్స్ కిట్స్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే బండ్ల

## ప్రాణం తీసిన ఒక్క మార్కు!

- జాబ్ రాలేదని యువకుడి ఆత్మహత్య

ధరూరు, అక్టోబర్ 5: కానిస్టేబుల్ జాబ్ రాలేదని మనస్తాపంతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పెద్ద నర్సింహులు ఏకైక కుమారుడు దేవార్జున్ కానిస్టేబుల్ ఉద్యోగాన్ని ఒక్క మార్కుతో కోల్పోయాడు. తీవ్ర మనస్తాపంతో ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గురువారం మధ్యాహ్నం వరకు పొలం పనుల్లో తల్లిదండ్రులకు సహకరించి, ఇంటికి వచ్చి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సాయంత్రం ఇంటికి చేరుకున్న తల్లిదండ్రులకు కుమారుడు విగతజీవిగా కనిపించాడు. దీంతో వారు కన్నీరుమున్నీరుగా విలపించారు. 128 మార్కులకు కటాఫ్ కాగా దేవార్జున్‌కు 127 మార్కులు వచ్చినట్లు స్నేహితులు తెలిపారు.

## ఒకే గ్రామంలో పదిమందిఎంపిక

మల్దకల్, అక్టోబర్ 5: రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖలో కానిస్టేబుల్‌గా ఎంపికైన వారి జాబితాను ప్రకటించింది. మండలంలోని ఎల్కూర్ గ్రామానికి చెందిన పదిమంది ఎంపికయ్యారు. వారిలో రాజు ఫైర్ స్టేషన్‌కు, ఎండీ హిజ్బుల్ ఏఆర్ కానిస్టేబుల్, గిడ్డారెడ్డి ఏఆర్ కానిస్టేబుల్, బంగి కృష్ణ కమ్యూనికేషన్, గౌడగారి రమేష్ ఫైర్ కానిస్టేబుల్, రమేశ్ సివిల్ కానిస్టేబుల్, హరికృష్ణ ఏఆర్ కానిస్టేబుల్, వెంకటేశ్ టీఎస్ఎస్‌పీ కానిస్టేబుల్, గొంగడి గారి రంజిత్ ఎస్పీఎఫ్ కానిస్టేబుల్, లలితమ్మ కమ్యూనికేషన్ కానిస్టేబుల్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, ఎంపీపీ రాజరెడ్డి, జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

## గట్టులో 16మందికి కానిస్టేబుల్ ఉద్యోగాలు



ఉద్యోగాలు సాధించి సన్మానం పొందిన గట్టు యువకులతో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గట్టు, అక్టోబర్ 5: అక్షరాస్యతతోపాటు విద్యాభివృద్ధిలో గట్టు మండలం వెనుకబడిందనే అపవాదు పూర్తిగా తొలగేలా చేశారు గట్టు మండల యువకులు. సివిల్, ఫైర్‌మెన్, ఏఆర్, టీఎస్ఎస్‌పీ కానిస్టేబుల్ ఫలితాల్లో ఏకంగా 16మందికి పైగా యువకులు ఉద్యోగాలు సాధించి గట్టు పేరును నిలబెట్టారు. మండల కేంద్రానికి చెందిన ఉప్పరి వీరేంద్ర సాగర్, రామాంజనేయులు, సీరాంజనేయులు టీఎస్ఎస్‌పీలో, కుర్వ మల్లేశ్ సివిల్‌లో, బంగారు రాజు ఫైర్‌లో కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు. ఇప్పటి వరకు ఫైర్‌శాఖలో ఉద్యోగం చేస్తున్న గట్టుకు చెందిన ఉదయ్‌కుమార్ సివిల్‌లో ఉద్యోగం సాధించాడు. అదేవిధంగా ఆలూరులో సత్యం ఏఆర్‌లో, మాచర్లలో జంగిటి భూపేశ్ నాయుడు ఏఆర్‌లో, బోయలగూడెంలో కుర్వ వీరేశ్ ఏఆర్‌లో, మాల భీమేశ్ టీఎస్ఎస్‌పీలో, సంగటి లలిత ఏఆర్‌లలో ఉద్యోగాలు సాధించారు. చిన్నోనిపల్లిలో వినీత్‌రెడ్డి ఫైర్‌లో, రఘునాథ్‌గౌడ్ సివిల్‌లో ఉద్యోగాలు పొందారు. అంతంపల్లిలో విజయ్‌గౌడ్ ఫైర్‌లో, సత్యనారాయణరెడ్డి టీఎస్ఎస్‌పీలో, ప్రహ్లాద్‌రెడ్డి సివిల్‌లో ఉద్యోగాలు సాధించారు. కాగా స్థానిక రైతువేదికలో గురువారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఉద్యోగాలు సాధించిన గట్టుకు చెందిన యువకులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సన్మానించి అభినందించారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-AII

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794